# సర్క్యులర్

ప్రియతమ ఫ్రాంచీస్‌లకు (ఐసిడబ్ల్యు),

మీకు శుభాకాంక్షలు!!!!

ఐఆర్‌సిటిసి కస్టమర్‌లతో వ్యవహించేటప్పుడు అనేక ఫ్రాంచీస్‌లు అక్రమ మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఐఆర్‌సిటిసి మా దృష్టికి తీసుకొచ్చింది. ఫ్రాంచీస్‌లు అవలంబిస్తున్నట్లుగా ఐఆర్‌సిటిసి మా దృష్టికి తీసుకొచ్చిన కొన్ని మామూలు అక్రమ మరియు అనైతిక కార్యకలాపాలను మేము ఈ కింద ఇస్తున్నాము:

1. ఐఆర్‌సిటిసి నిర్ణయించిన దాని కంటే ఎక్కువ ఫీజును కస్టమర్‌ల నుంచి వసూలుచేయడం,
2. వాస్తవ చార్జీ కంటే ఎక్కువ చార్జీని చూపించేందుకు టిక్కెట్ విలువను మార్చడం/ఎడిట్‌చేయడం
3. ప్యాసింజర్‌గా ఐఆర్‌సిటిసి వెబ్ పోర్టల్ www.irctc.co.in పై (బి2సి) డమ్మీ యూజర్ ప్రొఫైల్‌ని (వ్యక్తిగత లాగిన్ ఐడిలు) సృష్టించడం మరియు వాళ్ళ కస్టమర్‌ల కోసం తత్కాల్ రైల్వే ఇ-టిక్కెట్లు బుక్‌చేయడం మరియు మరియు కస్టమర్‌లు సొంతానికి ఉపయోగించేందుకు మాత్రమే ఉద్దేశించిన ఐఆర్‌సిటిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడం.
4. అనేక వ్యక్తిగత లాగిన్ ఐడిలను సృష్టించడం ద్వారా మరియు ఉపయోగించుకోవడం ద్వారా ఏజెంట్‌లను నిరోధించే సమయమైన 8.00 ఎ.ఎం. నుంచి 9 ఎ.ఎం. మధ్య తత్కాల్ రైల్వే ఇ-టిక్కెట్‌లను బుక్‌చేసుకోవడం.
5. ఐఆర్‌సిటిసి వెబ్ పోర్టల్ మరియు వెబ్ సర్వీసుల ద్వారా బుకింగ్‌లను ఆటోమేటింగ్ చేయడం కోసం అక్రమ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించడం.
6. క్యాన్సిలేషన్ తరువాత రీఫండ్ ఇవ్వకపోవడం/రీఫండ్‌ని జాప్యంచేయడం
7. రిక్విజిషన్/క్యాన్సిలేషన్ స్లిప్‌లను నింపకపోవడం,
8. తప్పుడు టిడిఆర్ క్లెయిమ్‌లను నింపడం
9. చేయవలసిన మరియు చేయకూడని వాటికి మరియు ఐఆర్‌సిటిసి ఎప్పటికప్పుడు నిర్ణయించిన ఇతర నియమ నిబంధనలకు కట్టుబడివుండకపోవడం.

పైన తెలియజేయబడిన తప్పుడు విధానాలను అవలంబించడం స్పష్టంగా చట్టాన్ని అతిక్రమించడమే మరియు తప్పుచేసినట్లు నిరూపించబడితే ఈ కింది జరిమానాలు విధించబడవచ్చు:

1. సబ్-ఏజెంట్ ఐడి శాశ్వతంగా డిజేబుల్ చేయబడటం మరియు,
2. ఒకవేళ ఎక్కువ ఫీజు వసూలుచేస్తుంటే అలా వసూలుచేసిన మొత్తానికి రెట్టింపు మొత్తం రికవర్ చేయబడుతుంది మరియు,

3. ప్రతి కేస్‌లో రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే) జరిమానా విధించబడుతుంది మరియు

4. మీపై సంబంధిత పోలీసు స్టేషన్‌లలో లేదా కోర్టుల్లో ఎఫ్‌ఐఆర్‌లు లేదా తగిన క్రిమినల్ కేసులు దాఖలు చేయడం జరుగుతుంది, ఇవి నిరూపించబడితే మీకు జైలు/జరిమానా లేదా రెండూ విధించబడవచ్చు.

పైన తెలియజేయబడిన తప్పుడు విధానాలకు పాల్పడినట్లు కనుగొనబడిన ఐసిడబ్ల్యులకు పైన తెలియజేయబడిన జరిమానాల్లో కొన్ని లేదా అన్నీ విధించబడతాయి.

కాబట్టి ఇలాంటి అక్రమ చర్యలకు దూరంగా ఉండాలని మరియు మేము మీకు జరిమానా విధించడం వల్ల మరియు మీ ఐడిలను డిజేబుల్ చేయడం వల్ల మీకు కలిగే ఇరకాట పరిస్థితి తలెత్తకుండా చూసుకోవాలని మీ అందరినీ కోరడమైనది.

మీకు ధన్యవాదాలు
ఇంటరాక్టివ్ ఫైనాన్షియల్ అండ్ ట్రేడింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
తేదీ: 26/4/2011